విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

యువత ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-పొన్నూరు : నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద నేడు, రేపు ఓటు నమోదు ప్రత్యేక శిబి రాలు ఏర్పాటు చేసినట్లు ఏఈఆర్టీఓ, పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువత స్వచ్ఛందంగా ఓటు కోసం ఫారం-6 పూర్తి చేసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరంలో బీఎల్వోలు అందుబాటులో ఉంటారని అన్నారు.

ఎట్టకేలకు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో గత ఆరు నెలల క్రితం 26వ వార్డు గాజులపాలెంలో సీసీ డ్రెయిన్ నిర్మిస్తుండగా కూలిపోయింది. దీంతో ప్రతిపక్ష టీడీపీ వార్డు ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్.రాధా సీసీ డ్రెయిన్ పునఃనిర్మించాలని గుత్తేదారుడికి నోటీసులు పంపారు. 95 మీటర్లు పొడవు సుమారు రూ.11 లక్షల వ్యయంతో శనివారం పనులు ప్రారంభించాడు.

'అప్సా' కో-చైర్మన్‌గా రవీంద్రబాబు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరుకు చెందిన సెయింట్ లారెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా సంస్థల అధినేత మేకల రవీంద్ర బాబుని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ 'అప్సా' కో-చైర్మన్‌గా ఎన్నుకున్నారని అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వంగా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక ఓ పాఠశాల సమావేశ మందిరంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించడం జరిగింది. అనంతరం నూతన కో-చైర్మన్ రవీంద్రబాబును అప్సా రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, కోశాధికారి చెరుకూరి శ్రీ హరి, రాష్ట్ర నాయకులు సుందరం, వంగా శ్రీనివాసరావు, రమేష్, గుంటూరు జిల్లా జోనల్ ప్రెసిడెంట్ బత్తిని వెంకట్రావు, సెక్రెటరీ పేరి రెడ్డి, కోశాధికారి రాజేష్ నాయుడు తదితరులు శాలువ, బొకేలతో ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కాగితాల స్వాతి గౌడ్ ఆధ్వర్యంలో కాలుష్యాన్ని నివారించి ఆహ్లాదకరమైన వాతావరణం మన భావితరాలకు అందించాలన్న సదుద్దేశంతో మంగళగిరిలోని టిడ్కో ఇళ్లలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భావితరాల వారికి మొక్కలు ప్రాధాన్యత, కాలుష్య నియంత్రణ గురించి అవగాహన కలిగించారు. ప్రతిఒక్కరూ ఇంటి ముందు మొక్క నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు తాళ్ల చెంచు రెడ్డి, బొడ్డేటి రమేష్, ట్రస్ట్ వలంటీర్స్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆల శివాజీ, తిరుపతి, సత్యనారాయణ, గొడ్డెల జయలక్ష్మి, టిడ్కో గృహాల నివాసం ఉండే రాజ్యలక్ష్మి, అవ్వారు సుబ్బారావు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు ఇచ్చారు.

పొన్నెకల్లుకు దాహార్తిని తీర్చండి

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లుకు దాహార్తిని తీర్చాలని జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పది వేల మంది జనాభా నివసిస్తున్నారు. గడిచిన మూడు మాసాలుగా గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకొంది. గ్రామంలో ఉన్న రెండు మంచినీటి చెరువులు ఎండిపోయాయి. గ్రామస్తులకు మంచినీటి అవసరం ఏర్పడింది. ప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం జనసేన నాయకులు మంచినీటి చెరువు వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంచాయతీ కార్యదర్శి షేక్ కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మంచినీటి ఎద్దడిని నివారించేందుకు జలజీవన్ మిషన్ కింద మూడు మంచినీటి బోరులను ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నరేష్, రామినేని సాంబశివరావు, జి.వీరేష్, శివ, రామిశెట్టి నీరజ్, మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం నివాసం వద్ద ఓ కుటుంబం ఆత్మాహత్యాయత్నం

విశాలాంధ్ర-తాడేపల్లి : నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తమ ఆస్తులు లాక్కొని మోసం చేశాడంటూ గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద పెట్రోల్ బాటిల్‌తో ఓ కుటుంబ సభ్యులు శనివారం ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. లేదంటే పెట్రోల్ పోసుకుంటామని హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్‌ను లాక్కున్నారు. అనంతరం బాధితులను తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : పాత గుంటూరు యాదవ హైస్కూల్‌లో ఈ నెల 3వ తేదీన జరిగే ఉచిత వైద్యశిబిరాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ కోరారు. శనివారం జరిగిన ఉచిత వైద్య శిబిరం ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మట్లాడుతూ ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఉచిత మెడికల్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 ప్రత్యేక డాక్టర్‌ల బృందంతో, అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి పేదవాడు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సాధ్యమైనంతవరకు అన్నివిధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. వారంలో ప్రతి రెండు రోజులు ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లను నిర్వహిస్తామని తెలిపారు. గుంటూరు ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్ కోరారు.

సాగర్ జలాలు విడుదల చేస్తుంటే...

విశాలాంధ్ర-తాడికొండ : ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ నుంచి తాగు, సాగునీరు విడుదల చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకపోతున్నారని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ విమర్శించారు. గుంటూరు నగరంలోని తాడికొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాగు, సాగునీరు విడుదల చేస్తుంటే ప్రతిపక్ష నేతలకు వచ్చేబాధ ఏమిటో చెప్పాలని నిలదీశారు. ప్రతి దానిని రాద్ధాంతం చేయటం తగదన్నారు. మనకు రావలసిన వాటాని విడుదల చేశామని గుర్తుచేశారు. కొందరు పనికట్టుకొని ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి సహకరించాల్సింది పోయి విమర్శలు చేయటం తగదని అన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-తాడేపల్లి : 2024 డిసెంబర్ 9 లోపు ఓటు హక్కు లేనివారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాడేపల్లి తహశీల్దార్ శనివారం తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్ల జాబితాను సరిచూసుకొని ఏమైనా సవరణలు ఉన్న యెడల బూత్ లెవల్ అధికారికి అర్జీ దాఖలు చేసుకోవాలని కోరారు.

రాష్ట్రాలు నిర్వహించే బీసీ కులాల జనాభా గణనను..

కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించాలి

బీసీ సదస్సు డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల జనాభా గణన విషయంలో మాట నిలుపుకోలేకపోయినా... మొక్కుబడిగా నిర్వహించిన రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెల్లిం చుకోవాల్సి వస్తుందని శనివారం గుంటూరు చుట్టగుంటలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన బీసీ కులాల సదస్సు తీవ్రంగా హెచ్చరించింది. డిసెంబరు 9వ తేదీ నుంచి రాష్ట్రంలో బీసీ కులాల జనాభా గణన చేపడు తున్న నేపథ్యంలో జరిగిన ఈ సదస్సుకు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అధ్య క్షత వహించగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 70 బీసీ కులాలకు చెందిన ప్రతనిధులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ బీసీ కులాల జనాభా గణనకు సంబంధించిన కొన్ని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా వివ రణ ఇవ్వాలి. బీసీ కులాల జనాభా గణన పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ప్రభుత్వం జనాభా వివ రాలను గుర్తిస్తున్నట్టు గజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల గణన కేవలం ఎన్నికల ఎత్తుగడ కాకూడదని అన్నారు. ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాయి... ఆ కోట్ల రూపాయలను ఎవరి అవసరాల కోసం ఖర్చుచేస్తున్నారో ప్రజలందరికి తెలియాలంటే కులాలవారీగా జనగణన జరగాలని కేసన అభిప్రాయపడ్డారు.

బీసీ కులాల గణనను వాలింటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందితో నిర్వహించే విధంగా చేస్తున్న ఏర్పాట్లు తు.తూ.. మంత్రంగా వున్నాయే కానీ, శాస్త్రీయంగా ఏర్పాట్లు చేయడం లేదని, అసలు రాష్ట్ర ప్రభుత్వం సేకరించే వివరాలను కేంద్రప్రభుత్వం గుర్తిస్తుందా? లేదా? అనే అంశంపై కూడా స్పష్టత లేదని సదస్సులో పాల్గొన్న వివిధ కుల సంఘాల నాయకులు వ్యాఖ్యానించారు. రాష్ట్రాలు సేకరించిన బీసీ కులాల జనాభా వివరాలకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదిస్తుందని స్పష్టంగా ప్రకటిం చాల్సి వుందని వారు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కుబడిగా బీసీ కులాల జనాభా వివరాలు సేకరించడం కాకుండా శాస్త్రీయంగా సేకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం సేకరించే బీసీ కులాల జనాభా వివరాలను కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తిస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లతో పాటు ఎన్నికల సంఘం నిర్దుష్టమైన ప్రకటన చేయాలి. బీసీ కులాల జనాభా వివరాలు సేకరించడానికి ముందు ఆయా కులాల వారికి జనాభా వివరాల సేకరకు సంబంధించి బీసీ వర్గాలకు పూర్తిగా అవగాహన కల్పించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ఇతర ఆర్థిక అంశాలతో కులగణనకు ముడి పెట్టకూడదు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సదస్సులో తీర్మానించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు నిమ్మల శేషయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారెపల్లి మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లెశ్వరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు అంజనేయులు, కొల్లూరి హనుమంత రావు, కోలా అశోక్, బాదుగున్నాల శ్రీనివాస్, బీసీ నాయకులు, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ల్లో బిఎల్‌ఓలు పోలింగ్ బూత్ ల్లో నిర్దేశిత సమయం ఉండి ఓటర్లకు అవసరమైన దరఖాస్తులు అందించడం, వారి నుండి తగిన వివరాలు పూర్తిచేసిన దరఖాస్తులు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు ఈ.ఆర్.ఓ. కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని 532 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లను కమిషనర్, ఏఈఆర్‌ఓలు పరిశీలించారు. స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో కమిషనర్ బొంగరాలబీడు లూర్దు స్కూల్, కొత్తపేట ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ లలోని పోలింగ్ బూత్ ల్లో బిఎల్‌ఓల పనితీరుని ఆకస్మిక తనిఖీ చేసి, రిజిస్టర్లు, గుర్తింపు కార్డ్ లు, దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓ బి.శ్రీనివాసరావు, సూపర్వైజరి అధికారులు సేతుబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కొత్తగా ఓటు పొందడానికి ఫారం-6ను, అర్హతలు లేని ఓటర్లను తొలగించడానికి ఫారం-7ను, ఓటర్ల వివరాలలో లోపాలను సవరించడానికి ఫారం-8ను, పోలింగ్ బూత్ వద్ద బూత్ లెవెల్ అధికారికి అందించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలని సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రటరీ వల్లంరెడ్డి లక్ష్మ ణరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, లోపాలు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలను రూపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమ న్నారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి..సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ నుండి వచ్చిన వినతులను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు తగు ఆదేశాలు ఇవ్వడం పట్ల సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

'ఓటర్ స్పెషల్ డ్రైవ్'ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఓటర్ల అవగాహన కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 2, 3 తేదీలలో రెండు రోజులు పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇందులో భాగంగా శనివారం గుంటూరు తూర్పు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ కొత్తపేట శివాలయం ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన 104 పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ ఓటర్లు అవగాహన కోసం రెండు రోజులు పాటు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చనిపోయిన వారి పేర్లను తీసేయకుండా ఓటరు జాబితాలో ఉంచటం సరైన పద్ధతి కాదని, తక్షణమే అధికారులు చనిపోయిన వారి పేర్లను ఓటరు లిస్టులో నుంచి తొలగించాలని కోరారు. గుంటూరు నగరానికి సుపరిచితులైన దివంగత కార్పొరేటర్ పాదర్తి రమేష్ గాంధీ చనిపోయిన తరువాత కూడా ఓటరు లిస్టులో ఉంచటం దేనికి సంకేతమే చెప్పాలన్నారు. ఈ విషయాన్ని ఎలక్షన్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. అధికారులు ప్రజా ధనాన్ని వృధా చేయకుండా సక్రమమైన పద్ధతిలో పని చేయాలని హితవు పలికారు.

మండల పరిధిలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-తుళ్ళూరు : మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. పత్తిలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమావేశమయ్యారు. ఆరోగ్యవంతమైన పంటను సాగుచేయడం, మిత్ర పురుగులను సంరక్షించుకోవడం, ప్రతి వారం పొలం పరిసరాలను పరిశీలించడంలో నైపుణ్యమును పెంపొందించుకోవడంపై వ్యవసాయాధికారి కె.రంజని రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ సూచనలను పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలని అన్నారు. రైతులు బుర్రా రామకృష్ణారెడ్డి, వెంకట శివారెడ్డి, చుండు వెంకటరెడ్డి, పిన్నక అప్పారావు, పుచ్చకాయలల సాంబశివరావు, సహాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు

విశాలాంధ్ర-గుంటూరు : ఓటమి భయంతోనే జగన్ రెడ్డి ఓట్లను తొలగిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం పాత గుంటూరు యాదవ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ స్పెషల్ డ్రైవ్‌లో డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బీఎల్వో లను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించాల న్నారు. 18 ఏండ్లు నిండిన వారందరికీ ఓటు నమోదుకు యువత దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వివిధ పోలింగ్ బూతులతో ఉంటే సరి చేయాలన్నారు. నగరంలో భారీ ఎత్తున బోగస్ ఓట్లు నమోదు చేస్తున్నారని, అర్హులైన వారి ఓట్లు తొలగిస్తున్నారని అన్నారు. ఓటరు జాబితా అక్రమాలపై నిరంతర పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యల్లవుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, కొండెపు శేఖర్, తాడివాక సుబ్బారావు, రాజి, జస్వంత్, కొనగల సుబ్బారావు, కాయల సాంబశివ రావు, జడ సురేష్, అశోక్, గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'స్టీరియో ట్యాక్‌టిక్' రేడియేషన్ ద్వారా చికిత్స

డాక్టర్ ఎంజీ నాగ కిషోర్

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ప్రపంచంలోనే అత్యాధునిక రేడియో థెరపీ టెక్నిక్ అయిన స్టీరియో ట్యాక్‌టిక్ రేడియేషన్ సర్జరీ ద్వారా తమ ఆసుపత్రిలో 300మందికి విజయవంతంగా చికిత్స అందించినట్లు ఒమేగా హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎంజీ నాగ కిషోర్ పేర్కొన్నారు. శనివారం హాస్పిటల్ ప్రాంగణంలో ఈ రేడియేషన్ ట్రీట్‌మెంట్‌కు సంబందించిన వివరాలు ఆయన మీడియాకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మామూలు రేడియేషన్ అయితే 5 నుంచి 8 వారాలు సమయం పడుతుందన్నారు. కానీ ఈ ట్రీట్‌మెంట్ వలన 5రోజులలోపే క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా తగ్గించవచ్చు న్నారు. ఈ ట్రీట్‌మెంట్ వలన పేషంట్ తొందరగా కోలుకుని తన పనులు తాను చేసుకోగలరని పేర్కొన్నారు. సూక్ష్మ దశలో ఉన్న లివర్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, వెన్నెముక క్యాన్సర్, ప్రొస్టేట్ గ్రంధి క్యాన్సర్, బ్రెయిన్ క్యాన్సర్లకు ఈ ట్రీట్‌మెంట్‌ను వాడతామన్నారు. క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా బినైన్ ట్యూమర్స్, మెదడులో వచ్చే హెమాంగిమా, ఏవీ మాల్‌ఫార్మేషన్‌లకు సర్జరీ చేయలేనటువంటి ప్రదేశాలలో ఉండే ట్యూమర్స్‌కు ఈ ట్రీట్‌మెంట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అలాగే ఎటువంటి ప్రాణాపాయం ఉండదన్నారు. తమ హాస్పిటల్స్ నందు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు, ఈహెచ్‌ఎస్, ఈఎస్‌ఐతో పాటు అన్ని కంపెనీల ఇన్సూరెన్సులు, కార్పొరేట్ సంస్థల ఉద్యోగుల హెల్త్ కార్డులుపై కూడా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ నాగ కిషోర్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్వీఎస్ ప్రవీణ్, డాక్టర్ ఎస్.ప్రతాప్ కుమార్ రెడ్డి, డాక్టర్ పి.గీతా రుక్మిణి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలానంద కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : అరవింద పాఠశాలలో శనివారం బాలానంద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.రత్న మాట్లాడుతూ అరవింద విద్యార్థుల కార్యక్రమాలను కొనియాడారు. సైబర్ నేరాలపై పిల్లలకు, పెద్దలకు అవగాహన కల్పించారు. స్కూలు విద్యలో భాగంగా పర్యావరణం, భాష, వ్యక్తిత్వ వికాసం కార్యక్రమాలలో అరవింద యాజమాన్యం కృషిని కొనియాడారు. మొట్టమొదటిగా పాఠశాల గీతాలాపనతో ఆరంభమైంది. 'అన్నా రైతన్న' నృత్యంలో గేయం బాలల అభినయం, ఆహార్యం చూపరాలను ఆకట్టుకుంది. 'రైతును రక్షించండి' నృత్యం హృదయాన్ని కదిలించి వేసింది. ట్రీ అండ్ వుడ్ కట్టర్ ఇంగ్లీషు లఘునాటికలో పాత్రలు సన్నివేశం బాగున్నాయి. 'రైతు జీవనం' ద్వారా రైతుల జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. లక్ష్మీదేవి జననం అంశమునకు తగినట్లుగా అలంకరణ, సామాగ్రి కూర్పు అద్భుతంగా ఉంది. శిల నీవే శిల్పం, సృష్టిలో ఆద్యంతం ప్రేక్షకుల చిత్రాలను తాకింది బాల బాలికలలోని అంతర్గత శక్తులు వెలికితీయడానికి, వెలికి రావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద విద్యాసంస్థల కరస్పాండెంట్ సాయిఅరవింద్, ప్రిన్సిపల్ ఇంద్రాణి, పద్మా, ప్రైమరీ హెచ్‌ఎం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు, భూరక్ష పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల : తహశీల్థార్ కార్యాలయంలో శనివారం జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తహశీల్థార్ కె.మల్లేశ్వరి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష సాహసోపేత నిర్ణయమని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. రైతులు గ్రామ కంఠంలోని భూ యజమానులకు ఖచ్చితమైన కొలతలు వేసి, శాశ్వత గృహహక్కు పత్రాలు అందజేయడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. మండలంలో ఇప్పటికే ఏడు గ్రామాల్లో సమగ్ర సర్వే మొదట విడతగా శృంగారపురం, మోరంపూడి, తుమ్మపూడి గ్రామాల రైతులకు భూహక్కు పత్రాలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య, దానబోయిన వెంకటేశ్వరరావు, శృంగారపాటి రత్నం, వడ్డేశ్వరపు రజనీకాంత్, దాసరి వీరయ్య, షేక్ సుభాని, యార్లగడ్డ చిన్న, పిల్లి ధర్మరత్నం, షేక్ జానీభాష తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు విజయవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్లో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ "ఆడుదాం ఆంధ్ర" టోర్నమెంట్ డిసెంబరు 15, 2023 నుండి జిల్లాలో ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలకు క్రీడాకారుల నమోదు 2023 నవంబరు 27 నుంచి ప్రారంభించటం జరిగిందన్నారు. సచివాలయాల్లోను, వాలంటీర్ల ద్వారా, 1902 కు కాల్ చేసి, వెబ్ సైట్ లోను క్రీడాకారులు డిసెంబరు 13వ తేదీ వరకు క్రీడలలో పాల్గొనటానికి నమోదు చేసుకోవచ్చున్నారు. రిజిస్ట్రేషన్ల నమోదుపై ఇప్పటికే ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయం యూనిట్‌గా, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయం యూనిట్‌గా క్రీడలను నిర్వహించటం జరుగుతుందని, సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలోను అక్కడ గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో, తదుపరి జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలలో 15 సంవత్సరాలు వయస్సు దాటిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని, క్రికెట్, బాడ్మింటన్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. క్రీడలలో గెలుపొందిన జట్లకు నియోజకవర్గ స్థాయి నుంచి నగదు బహుమతులు అందించటం జరుగుతుందన్నారు. సచివాలయ స్థాయి పోటీలు డిసెంబర్ 15 నుంచి 01 జనవరి 2024 వరకు, మండల స్థాయి పోటీలు జనవరి 2 నుంచి 15వ తేదీ వరకు, నియోజక వర్గ స్థాయి పోటీలు జనవరి 16 నుంచి 21వ తేదీ వరకు, జిల్లా స్థాయి పోటీలు జనవరి 22 నుంచి 28వరకు, రాష్ట్ర స్థాయి పోటీలు రాష్ట్ర స్థాయి పోటీలు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరుగుతాయన్నారు. క్రీడల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలోను కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. క్రీడాంశాలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, క్రీడా సామగ్రి ఇప్పటికే జిల్లాకు సరఫరా చేయటం జరిగిందని, వీటిని గ్రామాలకు సరఫరా చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో 568 గ్రామ, వార్డు సచివాలయాలు, 18 మండలాలు, 7 నియోజకవర్గాలు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడలు నిర్వహించుటకు జిల్లా వ్యాప్తముగా 244 క్రీడా ప్రాంగణాలను, 312 పీఈటీలు, పీడీలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించే క్రీడా పోటీలలో క్రీడాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డి వెంకటేశ్వర్లు, సెట్ప్ సీఈవో ఎస్ పల్లవి, క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు పాల్గొన్నారు.

తమను బద్నాం చేయటానికే..

విశాలాంధ్ర, తెనాలి : తమకున్న పేరు ప్రతిష్టలను బద్నాం చేసే ఉద్దేశ్యంతో శివాజీచౌక్ లోని టిఫెన్‌బండి మహిళ నాటకం ఆడుతుందని వైకాపా నాయకులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక భర్త రమేష్ అన్నారు. కౌన్సిలర్‌గా గత 20యేళ్ల నుండి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అభివృద్ధి పనులను చేపట్టడంతో తనను ఎంతో అభిమానంతో గెలిపించారని అన్నారు. ఆమె బండిని కొనసాగించడానికి 12వేలు అడిగానని మీడియా ముందు చెప్పటం అబద్ధమని, తాను గాని తన వారలు గాని, ఈ ప్రాంతాల్లో వందల్లో ఆక్రమణలు చేసియున్నా, అవరోధాలు సృష్టించినా నయాపైసా అడగలేదని అయ్యప్పస్వామి మాలధారణ చేసిన తను ఆ కాళికామాతపై ప్రమాణం చేస్తానన్నారు. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకులు వాస్తవాలేమిటో నిజానిజాలు నిర్ధారణ చేసుకొని స్పందించాల న్నారు. తమపై బురద జల్లటమే లక్ష్యంగా రాజా మాట్లాడి ఉండవలసింది కాదని లోతుగా వెళితే చాలా విషయాలు బయటకు వస్తాయన్నారు.

సుధాకర్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ న్యాయ శాస్త్ర డీన్ గా పొన్నవోలు సుధాకర్ రెడ్డిని నియమించడం సరికాదని వెంటనే ఆయనను డీన్ పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బోధనకు ఏమాత్రం సంబంధం లేని పొన్నవోలు సుధాకర్ రెడ్డిని ఏ విధంగా ఏఎన్‌యూలో న్యాయ శాస్త్ర విభాగానికి డీన్‌గా నియమించారని ఆయన ప్రశ్నించారు. ఏఎన్‌యూ ఈ విద్యా సంవత్సరం నుంచి న్యాయ శాస్త్రంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని వాటి పాఠ్య ప్రణాళికలను రూపొందించాల్సిన బాధ్యత ఉన్న డీన్ హోదాలో బోధన అనుభవం లేని, బోధనలో పీహెచ్‌డీ లేని సుధాకర్ రెడ్డి ఏ విధంగా నూతన సిలబస్‌ను రూపొందించడంలో బాధ్యతలు నిర్వహించగలరని ఏఎన్‌యూ విసి పొన్నవోలును డీన్‌గా ఎలా నియమించారని ఆయన ప్రశ్నించారు. ఏఎన్‌యూ వైస్ ఛాన్సలర్‌పై సహచర అధ్యాపకురాలు దాఖలు చేసిన పిటిషన్ కోర్టులో పెండింగ్‌లో ఉందని ఆ కేసు నుంచి బయటపడేందుకు...నిత్యం వివాదాలను ఎదుర్కొనే విసి వైసీపీ నేతల ప్రాపకం పొందేందుకు నిబంధనలకు విరుద్ధంగా సుధాకర్ రెడ్డిని డీన్ గా నియమించారని ఆయన ఆరోపించారు. గత నాలుగేళ్లుగా విసి రాజశేఖర్ హయాంలో విశ్వవిద్యాలయం వైసిపి కార్యాలయంగా మారిందని విమర్శించారు.

ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులకు పని ఒత్తిడి ఉండటం వల్ల వారు దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్ బారిన పడి గుండె పోటుకు గురయ్యే ప్రమా దం ఉన్న నేపథ్యంలో ఉద్యోగులకు పని భారం తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయం నందు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరిక శ్రమ కంటే మానసిక ఒత్తిడి చాలా ప్రమాదమైందన్నారు. ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించటం వలన వాళ్ళ జీవన ప్రమాణం పెరుగుతుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఏపీ జీఈఎ జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర్ శాఖ అధ్యక్షులు నాగేశ్వర రావు, నగర్ శాఖ కార్యదర్శి శివారెడ్డి, తెనాలి తాలూకా యూనిట్, తాడికొండ తాలూకా యూనిట్, దుగ్గిరాల తాలూకా యూనిట్, ప్రత్తిపాడు తాలూకా యూనిట్, పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సుమిత్రా దేవి తదితరులు పాల్గొన్నారు.

10న ప్రేమ విందు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం అనాథ ఆశ్రమంలో ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు ఏర్పాటు చేయుచున్న ప్రేమ విందును జయప్రదం చేయాలని పొన్నూరు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్ కోరారు. స్థానిక మార్కెటింగ్ కమిటీ యార్డు ఆవరణలో శనివారం కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అనాధలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాల ద్వారా మానవ త్వాన్ని చాటుకుంటున్నారన్నారు. హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు డి.రాజా మాట్లాడుతూ ఈ నెల 10న జరిగే ప్రేమ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా పొన్నూరు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ ప్రేమ్‌నాథ్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కీర్తి, చల్లా వెంకట్రామిరెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అభిమా నులు, శ్రేయోభిలాషులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సీఐ మల్లిఖార్జున బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంపాలెం పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా కె.మల్లిఖార్జున శనివారం బాధ్యతలు స్వీకరించారు. మల్లిఖార్జున ప్రకాశం జిల్లా ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తూ బదిలీపై నగరంపాలెం సీఐగా వచ్చారు. నూతన సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలు నెలకొల్పి ఎప్పటికప్పుడు ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

పేరు మార్పు

నేను, గోగినేని రామమోహనరావు, తండ్రి: గోగినేని వెంకటేశ్వరరావు, నివాసం: 4-5-8/11/ఎ, నవభారత్‌నగర్, 1వ లైను, చంద్రమౌళీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా. తెలియజేయునది ఏమనగా నా పాస్‌పోర్టులో నా పేరు గోగినేని రామ్ మోహనరావు అని తప్పుగా నమోదు చేయబడినది. నా ఆధార్ కార్డు, పాన్ కార్డు ప్రకారం నా అసలు పేరు గోగినేని రామమోహనరావు. ఇక మీదట అన్ని ఆచరణాత్మక అవసరాలకోసం గోగినేని రామమోహనరావు ఉపయుక్తంగా పరిగణించునది తెలియజేయడమైనది.

PASSPORT LOST

I, **HEMA YALLAMPATI** D/o Sivaiah, D.No.5-113, Chinakondrupadu (V), Prathipadu (M), Guntur Dist., (A.P)-522019. Hereby declare that my Indian Passport No. **W2252316** issued at Vijayawada on 08-07-2022 has been lost on 01-12-2023 while coming from Internet centre to my home, after making soft copy at the internet centre. If anyone found please contact at above address or phone number. **8309313194**

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన శ్రీ జి.వి.కె.చక్రవర్తి, తండ్రి.జి.బి.జి.శంకర రావు గారి తరపున యావన్మందికీ తెలియజేయునదేమనగా, నా క్లయింటు పార్టీషన్ దస్తావేజు ద.నెం: 13820/2007 ది.14-11-2007 యస్.ఆర్.ఓ. గుంటూరు దాఖలా బి-షెడ్యూలు లోని 3వ అయిటం ఆస్తిని కొనుగోలు చేయుచున్నారు. సదరు ఆస్తిపై ఎట్టి క్లయిములు ఉన్నచో తక్షణమే ఈ దిగువ చిరునామాలో సంప్రదించ గలరు.

కె.వి. శ్రీరామ సుబ్బారావు, అడ్వకేటు, 6/4 అరండల్ పేట, గుంటూరు. సెల్: 9849187315

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

సాంబశివరావుకు అక్కినేని ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థలనటుడు, సాహితీవేత్త, నిహారిక ఫౌండేషన్ అధ్యక్షుడు విడదల సాంబశివరావుకు పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ప్రతిభా పురస్కారం దక్కింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ యువకళావాహిని ఈ కళాపురస్కారాన్ని విడదల వారికి ప్రధానం చేసింది. శుక్రవారం రాత్రి గుంటూరులోని అన్నమయ్య కళా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు సాహితీ వేత్తలు, రంగస్థల కళాకారులు విడదల సాంబశివరావుకు అభినందనలు తెలిపారు.

గ్రామాల్లో అసిస్ట్ సేవలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పురుషోత్తపట్నం నర్సారావుపేట మండలం పెట్లూరి గ్రామాల్లో అసిస్ట్ సంస్థ, డీఎస్‌వీ చారిటబుల్ ఫౌండేషన్ ముంబై వారి ఆర్థిక సహకారంతో 1000 ఎల్‌పీహెచ్ సామర్థ్యం గల రెండు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వీ చారిటబుల్ ఫౌండేషన్ తరపున విక్రాంత్, జగదీష్, అజయ్లు, అసిస్ట్ డైరెక్టర్ రంగారావు, అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ, రంగారావు, సిబ్బంది డేవిడ్, పురుషోత్తపట్నం, పెట్లూరి గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొని అసిస్ట్ తరపున చేస్తున్న సేవలను సేవలను కొనియాడారు.

యోగా రాష్ట్ర జట్టుకు కస్తూర్బా విద్యార్థిని

విశాలాంధ్ర-రెంటచింతల: యోగ సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకుని కాపాడుకోవచ్చుని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని మిట్టగుడి పాడు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.చందును రాష్ట్ర అండర్-14 యోగా జట్టుకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర యోగా జట్టుకు ఎంపికైన చందుకు, యోగా టీచర్ కళ్యాణిలకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి,ఇంచార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వర రెడ్డి వారిని దుశ్శాలువాతో సత్కరించారు.

ముటుకూరులో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-దుర్గి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండల పరిధిలోని ముటుకూరు-1లో శనివారం సచివాలయాల మండల కన్వీనర్ బొబ్బా సీతారామిరెడ్డి సారధ్యంలో పండువగా సాగింది. ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయా వర్గాల ప్రజలు పొందిన లబ్దిని వివరించారు. అనంతరం ఆ కుటుంబం పొందిన లబ్ధికి సంబంధించిన బుక్ లెట్ అందజేశారు. సంక్షేమ పథకాలు ఇంటికి దరిచేరాలంటే జగన్ మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, మండల పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబాయి, తోటకూర నాగేశ్వరరావు, జాస్తి రామూర్తి, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓటును సరి చూసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు ఆదివారం ఉదయం నుంచి ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల జాబితాల పరిశీలన చేబడతారని, ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి తమ ఓటును సరిచూసుకోవాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఓటర్ల జాబితాలుపై వస్తున్న ఆరోపణలుపై శనివారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆదివారం ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు సక్రమంగా ఉన్నదీ లేనిదీ చూసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లకు వెళ్ళినపుడు తమ పేరు లేనిపక్షంలో ఫారం-6ను సమర్పించాలని, తమ ఇంటి నెంబరులో తమకు సంబంధించని వ్యక్తుల పేర్లు ఉంటే ఫారం-7లు సమర్పించాలని అన్నారు. వాణిజ్యవేత్త దేవిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల పేర్లు వేర్వేరు బూత్‌లలో చెల్లాచెదురుగా నమోదై ఉంటే వారు ఒకే బూత్ జాబితాలోకి మార్చేందుకు ఫారం-8 సమర్పించాలని అన్నారు. ఈ చర్చలో సదాశివం, రాఘవరావు, జనార్ధనరావు తదితరులు ఉన్నారు.

ఆశ కార్యకర్తలకు యూనిఫామ్ అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్‌ఓ)డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు జిల్లాలోని ఆశ కార్యకర్తలకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున యూనిఫామ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్య శ్రీ కరపత్రాలు పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్లను కూడా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీహెచ్‌ఎన్‌ఓ శాంతకుమారి, హెచ్‌ఈఈఓ కెపీ చంద్రశేఖర్, డీసీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)అభివృద్ధికి కోటి రూపాయలు ఇచ్చేందుకు దాత ముందుకు రావడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కొనియాడారు. ఏపీ ఎంఎస్‌ఐడిసి డిఈ రత్తయ్య ఆధ్వర్యంలో హర్షిత రియల్ ఎస్టేట్ అధినేత కిరణ్ ఆసుపత్రికి రూ.30 వేలు విలువ గల పరికరాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు పేద రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించే విషయంలో రాజీ పడొద్దని సూచించినట్లు చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులలో బైపాస్ ఆపరేషన్ చేయాలంటే కనీసం రూ.10లక్షలు ఖర్చవుతుందన్నారు. కానీ జీజీహెచ్‌లో ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, మానసిక వైద్య విభాగం వైద్యులు కిరణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని, బయో మెడికల్ ఇంజనీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉద్యమ వ్యాప్తికి పాటుపడిన కాంతారావు
ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీనియర్ కమ్యూనిస్టు పితామహుడు, సీపీఐ, ట్రేడ్ యూనియన్ రంగం ముఖ్యంగా ఏఐటీయూసీ ఎన్‌ఎస్పీ కెనాల్ వర్కర్స్ యూనియన్ ఆయా రంగాలలో గుంటూరు జిల్లాలో ఉద్యమ వ్యాప్తికై పాటుపడిన కామ్రేడ్ సీహెచ్ఎల్ కాంతారావు లేని లోటు పల్నాడు జిల్లాలో నేడు ఉందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డి పేటలో గల కళ్యాణమండపంలో కాంతారావు ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా కాంతారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభలో ముప్పాళ్ల మాట్లాడుతూ ప్రపంచ శాంతికై పాటుపడేది కమ్యూనిస్టులేనని, దేశంలో కుల మత వర్గ రహిత సమ సమాజం కోసం కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని కాంతారావు పరితపించేవాడని అన్నారు. గత సంవత్సరం వరకు కూడా ఆయనకు 92 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ప్రజల సమస్యలపై పోరాట కార్యక్రమం జరుగుతున్నదంటే అంత వయసులో జెండా భుజాన వేసుకొని ర్యాలీలలో నడిచేవారని అన్నారు. కుల మతాలు లేకుండా వర్గాలు లేకుండా ప్రజలంతా సహజీవనంగా గడపాలని, ఒక కమ్యూనిస్టుగా ప్రజాసేవలో పునీతం కావాలని ఆయన కోరుకునే వారని అన్నారు. అనేక పోలీస్ నిర్బంధాలు, అనేక రాజకీయ ఒత్తిళ్లు వచ్చినప్పటికీని తట్టుకుని తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఒక సామాన్య లాయర్‌గా ప్రజలలో ఒక సామాన్య మనిషిగా అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురైనప్పటికిని పార్టీ కోసం త్యాగాలు చేసిన చరిత్ర కాంతారావుదని అన్నారు. అటువంటి మహనీయుల ఆశయాల కోసం నేటి యువత ముందుకు రావాలని ఆయన కోరారు. సభకు కామ్రేడ్ వై.చెంచయ్య అధ్యక్షత వహించగా కాంతారావు కుమారులు సీహెచ్ ప్రతాప్, డాక్టర్ గౌతమి ఆహూతులను ఆహ్వానించారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద బాబు, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, తెలుగు మహిళా సమాఖ్య నాయకులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు మాట్లాడుతూ కామ్రేడ్ సీహెచ్ఎల్ కాంతారావు ప్రజల మనిషి అని, ఒక కమ్యూనిస్టు గానే కాకుండా ప్రజలందరూ సుఖంగా జీవించాలని ఎవరు తన వద్దకు వచ్చినప్పటికీ తనకు తోచిన పద్ధతుల్లో ఒక న్యాయ వాదిగా కోర్టులోనూ ఒక పెద్ద మనిషిగా బయట ప్రపంచంలోను తనదైన శైలిలో న్యాయం చేసేవారని అన్నారు. ఈ సభలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా వినుకొండ, చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల నుంచి సీపీఐ శ్రేణులు, సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్, జనసేన, వైసీపీ, ప్రజా సంఘాలు, పలువురు వ్యాపార వేత్తలు, రైతులు, రైతు నాయకులు, ఆర్టీసీ కార్మిక నాయకులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

క్యాంపస్ సెలక్షన్‌లో 29 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 29 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్టు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రత్యేకతన్నారు. యేటా ప్రముఖ కంపెనీలు నిర్వహించే క్యాంపస్ సెలక్షన్లలో వందలాదిమంది విద్యార్థులు ఉపాధి పొందటం శుభపరిణామమన్నారు. ఈ క్రమంలోనే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలలో తమ కళాశాల విద్యార్థులు 29 మంది ఎంపిక అవటం సంతోషకరమన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ఘనంగా అభినందించారు. ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, డీన్ సందీప్ రెడ్డి, టిపిఓ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-మాచర్ల: దివ్యాంగులు కళ్ళ ముందు కనిపించే ప్రత్యక్ష దైవాలని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శారద అన్నారు. ప్రపంచ దివ్యాం గుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యం లో సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె హాజరయ్యారు. జడ్జి శారద మాట్లాడుతూ దివ్యాంగుల ప్రతిభను గుర్తించి వారు ఏఏ రంగాలలో రాణించగలరో గమనించి వారికి తర్ఫీదు ఇప్పిస్తే వారు కూడా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకొని సామాన్య మానవుల వలె జీవించగలరన్నారు. దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు సేవ చేసేందుకు ముందుకొచ్చి, బోధిస్తున్న ఉపాధ్యాయులను జడ్జి శారద అభినందించారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, న్యాయ సేవ కమిటీ సభ్యులు ఏడుకొండలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌జేసీని కలిసిన ఈఓ

విశాలాంధ్ర-దుర్గి : దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్(తిరుపతి) ఎన్‌వీఎస్ మూర్తిని అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఈవో తిరుపతిలోని ఆర్‌జేసీ క్యాంపు కార్యాలయానికి శనివారం వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌జేసీ మూర్తిని కలిసి శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఈవో ఆలయ అభివృద్ధి, ఆలయ అడ్మినిస్ట్రేషన్, ఆలయ సిబ్బంది గురించి ఆర్‌జేసీతో చర్చించారు.

దిశా చట్టంపై బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-నరసరావుపేట : ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ ఆదేశాలు మేరకు సత్తెనపల్లి డివిజన్‌లో గొల్లపాడు ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌లో పల్నాడు జిల్లా కమిటీ మహిళా ప్రెసిడెంట్ పి.కృష్ణకుమారి దిశా చట్టం గురించి బాలికలకి గుడ్ టచ్, బ్యాడు టచ్ గురించి వారి ప్రవర్తన గురించి చెప్పారు. అలాగే పల్నాడు జిల్లా సెక్రెటరీ టి.లాజరు వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. అరుణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ బిల్డింగ్ వద్ద నిరసన 18వ రోజుకు చేరుకున్నది. పెన్షన్‌దారులను కలిసిన జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు తమ మద్దతు తెలిపారు. జనసేన తరపున అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని బొర్రా తెలిపారు. బిల్డింగ్‌లోని ఆటో మొబైల్ షాప్ ఖాళీ చేయాలని పెన్షన్‌దారులు డిమాండ్ చేస్తున్నారు. బిల్డింగ్ ఖాళీ చేయమని, బిల్డింగ్ ముందు టెంట్ వేసి బైఠాయించిన పెన్షనర్లకు పలు సంఘాలు, పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు పేరు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్రీడల పట్ల ఆసక్తి కల్గిన యువతకు ఆడుదాం ఆంధ్రా ద్వారా మంచి అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ఆసక్తికల వారు అందుబాటులోని వార్డ్ సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. డిశంబర్ 15 నుండి జరిగే ఆడుదాం ఆంధ్ర ద్వారా 15 ఏళ్ల పైబడి క్రీడల పట్ల ఆసక్తి ఉండి, అవకాశం కోసం ఎదురు చూసే వారికి రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తుందన్నారు. వాలీబాల్, కబాడీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు.

విద్యార్థులకు వినియోగదారుల చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి : ప్రతిఒక్కరూ వినియోగదారుల చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ వినియోగదారుల సంఘం సభ్యులు పిల్లి యజ్ఞనారాయణ చెప్పారు. దుర్గిలో శనివారం విజిలెన్స్ కమిటీ విస్తృతంగా పర్యటించారు. బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు విద్యార్థులతో మమైకమయ్యారు. అనంతరం విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టం గురించి అవగాహన కల్పించారు. వినియోగదారుడు నష్టపోతే కంజుమర్స్ కోర్టుకు వెళ్ళాలని సూచించారు. తొలుత గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-69 తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో టీచర్ లేదు, ఒక్క పిల్లవాడితో ఆయా కేంద్రంలో కుర్చొని ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వినియోగదారుల చట్టం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యురాలు తిప్పాబత్తుల రాణి, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, వడ్డె మధుసూధనరావు, పీఈటీ బండ్ల ప్రసాద్, ఉపాధ్యాయులు అనంతరామయ్య, హనుమంతరావు ఉన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వర రావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్‌లు డిమాండ్ చేశారు. గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా, నగర అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు, ఉస్మాన్‌లు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుకు రూ.50 వేలు, ఆత్మహత్యకు పాల్పడిన రైతుకు రూ.25 లక్షలు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, జక్కా శ్రీనివాస్, షేక్ సలీం, గడ్డం పాల్ విజయ్ కుమార్, అంబటి రత్తయ్య, వేంకట రెడ్డి, సుధీర్ బాబు, షేక్ కరీమ్, పున్నారావు, వాల్మీకి శ్రీనివాస్, పోల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, గోపాలకృష్ణ, బాబు రావు, సయ్యద్ సుబాని, మల్లెల మోషే, బోడపాటి శ్రీను, షేక్ బాజి, జుబేర్, రామక్రిష్ణ, క్రిష్ణ రావు, హనుమంతరావు, అర్జునరావు, ఇస్మాయిల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుల ఓట్లను తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఓటర్ జాబితా డ్రాఫ్ట్‌లో మృతుల ఓట్లను తొలగించాలని గుంటూరు తూర్పు టీడీపీ ఇన్‌చార్జ్ మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సీతారాంనగర్, అంబేద్కర్ నగర్, మంగళదాస్ నగర్, రాజగోపాల్ నగర్, ఇజ్రాయల్ పేట, ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఓటర్ జాబితా పరిశీలన పోలింగ్ స్టేషన్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ ఓటును పరిశీలించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క ఓటు కూడా ముఖ్యమని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోటానికి ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకొని మీతో పాటు మీ చుట్టుపక్కల ఉండేవారి ఓట్లను చూసుకోవాలని అన్నారు. ప్రతి బూతులో కూడా 20 నుంచి 30 మంది వరకు చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని, వాటిపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యల్లాపుల అశోక్, వెల్చూరి కిరణ్, అన్వర్, జబి ఖాన్, రమేష్, బాబు, విజయ్, రత్తయ్య, రాకేష్, విజయ్, సుబ్రహ్మణేశ్వరావు, ఖాసీం బాబు, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, యడ్లపాటి రమాదేవి, కోటి, దాసు, లక్ష్మినారాయణ, సాయి తేజ, మహేష్, సాంబయ్య, జోజి, హరి, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన్ముర్మాస వ్రత మహోత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : ఈనెల 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయరు మంగళాశాసన ములతో శ్రీ శరణాగతి గోష్ఠిట్రస్ట్, తెనాలి ఆధ్వర్యంలో శ్రీనరేంద్ర రామానుజదాస స్వామి శనివారం పత్రిక, వీడియోగ్రాఫర్ల సమావేశంలో తెలిపారు. "శ్రీ ధనుర్మాస వ్రత మహోత్సవాలు" కరపత్రాన్ని భక్త బృందంతో కలిసి ఆవిష్కరించారు. భగవత్ బంధువులందరూ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెనాలి ఆర్టీసి బస్టాండ్ నుండి వి.ఎస్.ఆర్. కాలేజి (కాలువ) రోడ్డులో యర్రంశెట్టి వారి ప్రాంగణంలో పూజాది సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 17వ తేదీ ఉదయం 5.30 గంటలకు ప్రారంభమౌతాయని చెప్పారు. ఉదయం పూజలు, గోష్ఠులు, సాయంత్రం 5.30 గంటల నుండి విష్ణుసహస్రనామా స్తోత్రము జరుగుతాయన్నారు. నరేంద్ర రామానుజదాస స్వామిచే తిరుప్పావు వచనాలు చేస్తారని తెలిపారు. జనవరి 14వ తేదీన గోదా రంగనాధుల కల్యాణోత్సవం వైభంగా జరుగుతుందని తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

సైకో పాలనలో అంధకారంలో రాష్ట్ర భవిష్యత్తు: జీవీ



విశాలాంధ్ర-వినుకొండ: సైకో పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం వినుకొండ పట్టణంలోని 29వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా జీవీ హాజరై టిడిపి మినీ మ్యానిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. జనసేనా పార్టీ నియోజక వర్గం సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ పాల్గొన్నారు. నాలుగున్నర ఏళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్య కృత్యమయాయని విమర్శించారు. ప్రభుత్వ దోపిడీతో పేదలు మరింత పేదలయ్యారని, సహజ వనరులను, ప్రభుత్వ ప్రజల ఆస్తులను దోచేస్తూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందని విమర్శించారు. వైసిపి మాఫియా రాజ్యంలో భవితరాల భవిష్యత్తు నాశనం అయిందని వివరించారు. సంక్షేమం పేరుతో రూపాయి ఇచ్చి మరో చేత్తో 100 రూపాయలు దోచుకుంటున్న ప్రభుత్వం వైసిపి అని దుయ్యబట్టారు. ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపి ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి కరెంటు బిల్లులు అధికమని సాకుతో అర్హులైన పేదలకు పథకాలు చెందకుండా తొలగించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో విద్యా వైద్య రంగాలను విచ్ఛిన్నం చేసి దోచుకుంటున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ ఇస్తానని ఐదేళ్లలో ఒక్క క్యాలెండర్ కూడా రిలీజ్ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికై ప్రభుత్వం నుండి 161 కోట్లు నిధులు తెస్తే పథకం పూర్తి చేయటం చేతగాని ఎమ్మెల్యే 50 లక్షలతో నీటి సమస్యను పరిష్కరించాలంటూ మురికి నీరుస్తూ డాంబికాలు పలకటం సిగ్గుచేటు అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణం ప్రారంభించింది మేమేనని, తిమ్మాయపాలెం రోడ్డులో సిసి రోడ్డు, కాల్వకట్టపై ఇరువైపులా సిసి రోడ్లు, వందల కోట్లు విలువచేసే ఎస్.ఎస్.పి స్థలాన్ని మున్సిపల్ అభివృద్ధికి బదలాయింపు, 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది టిడిపి ప్రభుత్వ హయాంలోనేనని జీవి స్పష్టం చేశారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమించి, ప్రభుత్వ భూములను ప్రభుత్వానికే అమ్మి వందల కోట్లు దోచుకోవటం తప్ప ప్రజా ప్రయోజనాలకు ఆయన చేసిందేమీ లేదని వివరించారు. ఓటమి భయంతో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. స్థానికంగా ఉంటున్న వారి ఓట్లను తొలగించేందుకు నోటీసులు ఇచ్చారని ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీం ఖాన్, క్లస్టర్ ఇంచార్జి సౌదాగర్ జానీ భాష, యూనిట్ ఇన్చార్జి గంధం సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్, పివి సురేష్ బాబు,వాసిరెడ్డి లింగమూర్తి ,పట్టణ పార్టీ కార్యదర్శి పువ్వాడ కృష్ణ, జిమ్ జానీ,తూమాటి కాశి,వార్డు ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ,జనసేన నాయకులు నక్క రమణ రావు, కామిశెట్టి కిషోర్, పఠాన్ యూసుఫ్, తెల్ల మేకల రమణారావు, మరియు టిడిపి నేతలు రాజేంద్ర నాయక్, రమణయ్య, పొట్లపాడు సాయిబా, గుంజి కాలింగ్ రాజు, కుంచాల నాగరాజు, టీడీపీ మహిళా నాయకులు ముప్పూరి చౌడమ్మ, అన్నపూర్ణ, కోటమ్మ, బొట్లగుంట లక్ష్మి, బసవమ్మ, శివకుమారి మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విప్లవ గేయాలు ఆలపించిన ప్రజానాట్యమండలి కళాకారులు

విశాలాంధ్ర-నరసరావుపేట : నిరంతరం ప్రజలతో మమేకమవుతూ కార్మిక వర్గ సమస్యలు పరిష్కార మార్గం వైపు నడిపిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయాన్ని అందిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డగా ప్రముఖ న్యాయవాదిగా కార్మిక వర్గ నాయకుడిగా ప్రజలతో మమేకమవుతూ కడకు కమ్యూనిస్టుగా కడతేరిన సిహెచ్ఎల్ కాంతారావు సంస్కరణ సభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణతోపాటు ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కే జాన్ చిన్న సైదా, నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు, భగత్ సింగ్ విప్లవ గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా మాట పాటతో ప్రజలను అలరించారు.

ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర-శావల్యాపురం : క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను నిర్వహిస్తోందని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సచివాలయాలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న క్రీడా పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆటల పోటీలను నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిద్దిడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొనే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2508ని ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించగా 344 మంది ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఏపీఎం వాసు బాబు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ పిల్లి శిరీష్ కుమార్ ఉన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా అందించాలి

విశాలాంధ్ర-కారంపూడి : ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా విచారణ చేసి పారదర్శక ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు అందించాలని తహశీల్దార్ జి.శ్రీనివాస్‌ను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం కోరారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని బూత్‌లకు సంబంధించి చనిపోయిన, డబుల్ ఎంట్రీ, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను తహశీల్దార్‌కు అందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా మరణించిన వారి ఓట్లు తొలగించకుండా ఉండటం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఎన్నికల కమీషన్ జనాభాను బట్టి ఓట్ల శాతం నిర్ణయించడంతో చనిపోయిన, డబుల్ ఎంట్రీ ఓట్లు తొలగించి కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది కనుక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. తహశీల్దార్ స్పందిస్తూ మీరు ఇచ్చిన వివరాలు మా వద్ద ఉన్న డేటాతో పరిశీలించి బీఎల్వోలతో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య, మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య, గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొడాటి ప్రభాకర్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని, తుపాకుల రత్తయ్య, కర్నాటి మహేష్, మంచి సైదులు, చంటి, మీరా వలి, వెంకటేష్, బాలూ నాయక్, హరికృష్ణ, యేసు బాబు, దుర్గారావు, బత్తుల హరి, గుడిపాటి పున్నయ్య, జాని బాషా తదితరులు పాల్గొన్నారు.

గౌరీ కేదారేశ్వర దేవాలయం శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు : మాతృశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నల్లపాడు రోడ్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురు శ్రీ వరసిద్ధి వినాయక సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర దేవాలయం శుక్రవారం తాళ్లాయపాలెం శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి వారి స్వహస్తాలతో శంకుస్థాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. తొలుత ప్రధాన అర్చకులు కొండూరి మల్లికార్జున శాస్త్రి నేతృత్వంలో వేద పండితులచే నడింపల్లి జానకీ శైలజ విజయప్రసాద్, చాపవరపు అనంతలక్ష్మి గోపాల్ రెడ్డి దంపతులచే శాస్త్ర యుక్తంగా పూజలు, హోమాలు గావించారు. పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శివస్వామి అనుగ్రహ భాషణం చేస్తూ కార్తిక మాసం పార్వతి పరమేశ్వరులకు అత్యంత ప్రీతిపాత్రమని వరసిద్ధి వినాయక సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి వార్ల దేవస్థానం త్వరితగతిన పూర్తి చేసుకొని విశేష పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతుందని ఆశీస్సులు అందజేశారు. ట్రస్టీ నడింపల్లి విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ దేవాలయంతో పాటు గోశాల, వృద్ధుల ఆశ్రమం, వేద పాఠశాల వధాన్యుల సహకారంతో నిర్మించబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కోట సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వరరావు, గుండు సుబ్రహ్మణ్యం, కటకంశెట్టి కోటేశ్వరరావు, వణుకూరి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తుఫాను హెచ్చరికల కేంద్రం, భారత వాతావరణ శాఖ, స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ వారి సూచనల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఈ నెల 3వ తేది నుండి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని, ఈ నెల 5వ తేది నెల్లూరు-మచిలీపట్నం వద్ద తుఫాను తీరం దాటే అవకాశం వుందని తీరప్రాంత జిల్లాలతో పాటు గుంటూరు జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం వుందని తెలిపిన్నందున అధికారులందరూ అప్రమ త్తంగా వుండాలని కలెక్టర్ వేణుగోపాల రెడ్డి అన్నారు. తుఫాను హెచ్చరికల నేపధ్యంలో తీసు కోవలసిన జాగ్రత్త చర్యలపై కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నోటీసు

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No:46/2022 in OS No:245/2015
బిట్వీన్:
గుణపాటి నరసింహ రెడ్డి ...డి.హెచ్.ఆర్.
మరియు
బండారు గోవిందు. ...జె.డి.ఆర్.
టు,
బండారు గోవిందు, తండ్రి. చిన చౌదయ్య, నివాస డోర్.నెం:10-775, అంజనాపురం, నారాయణ పురం గ్రామము, నడికుడి పంచాయతీ, దాచేపల్లి (మం), గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా.
పై నెంబరు ఇ.పి లో జె.డి.ఆర్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరు లో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:22-12-2023న ఉ.గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 22-12-2023

జక్కా చెన్నకేశవ రావు,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గురజాల, పల్నాడు జిల్లా,
సెల్: 9885134858

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలం రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. శనివారం పలు గ్రామాలను సందర్శించి రైతులకు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి ఆదివారానికి తుఫానుగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆదివారం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వరి పంట గింజ గట్టిపడి కోతకు సిద్ధంగా ఉన్నట్లయితే సత్వరమే హార్వెస్టర్ ఉపయోగించి వచ్చిన ధాన్యాన్ని తడవకుండా తగినన్ని టార్పాలిన్ పాలిథిన్ పట్టాలను కప్పి తుఫాను ఆగిన తర్వాత ఆరబెట్టుకోవాలన్నారు. వరి పంట కోసి పనలు చేలో ఉన్నట్లయితే తక్షణమే వాటిని గూడులు కట్టి కుప్పలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి, ప్రియాంక, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజక వర్గంలో ఓటర్ల సవర ణలు, నూతన ఓటర్ల నమోదు విషయాలపై స్థానిక నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. అర్హత ఉన్నవారు ఉంటే ఓటుకు వెంటనే దరఖాస్తు చేయించాలన్నారు. పేరు తప్పు, ఫొటోలు తప్పు ఉన్నవారిని గుర్తించి సరి చేయించాలన్నారు. వివిధ స్థాయిల్లో ఉన్న నాయకులు సమావేశాలు నిర్వహించి ఓటర్ల నమోదు, సవరణలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్ణీత గడువులోగా మార్పు లు, చేర్పులు ఏవైనా ఉంటే చేయించాలన్నారు. తెదేపాలోని ప్రతి ఒక్కరూ ఈ విషయమై శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటరు జాబితాను పరిశీ లించి ఓటు లేకపోతే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎం.గౌరీ అమర్ నాథ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజక వర్గంలోని అక్కాయ పాలెం గ్రామ సచివాల యం పరిధిలో అభి వృద్ధి పనులకు శ్రీకా రం చుట్టారు. మదర్ థెరిసా కాలనీలో మంచినీటి సరఫరా ట్యాంకు నిర్మాణం కొరకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని అబ్దుల్ కలాం కాలనీ, మదర్ థెరిసా కాలనీ, జేవీకే కాలనీ లలో అభివృద్ధి పనుల నిమిత్తం శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ సహకారంతో జేజేఎం గ్రాంట్ క్రింద ఒక కోటి 34 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. గురవయ్య కాలనీలో 24 లక్షల రూపాయల వ్యయంతో మంచినీటి బావి, ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు.ఎస్ ఏ.ఈ రాంకుమార్, పంచాయతీ సెక్రటరీ పూర్ణ కుమారి, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రాజు, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చెరుకుపల్లి మండ లంలో జరుగుతున్న ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపె యిన్‌ను తహసిల్దార్ బి.వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. కొత్తగా ఓటర్‌గా నమోదు అయ్యేందుకు ఫారం-6, మరణించిన ఓట ర్లను తొలగించుటకు ఫారం-7, ఓటర్ జాబితాలో నమోదు చేసిన వివ రాలు సవరించుకొరకు ఫారం-8 ఉపయోగించాలన్నారు. బిఎల్వోలు, ఈఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

న్యాయవాదికి జడ్జిల పరామర్శ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలోని ఆరుంబాక జాతీయ రహదారి వద్ద శుక్ర వారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన న్యాయవాది కర్రా ప్రతాప్ భార్య విజయ కుమారి, కుమార్తె అశ్విత పావనిలకు రేపల్లె కోర్టు జడ్జిలు నివాళులర్పించారు. రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్.జగదీష్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ శనివారం న్యాయవాది ప్రతాప్‌ను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో ప్రతాప్ భార్య, కుమార్తెను కోల్పోవడం బాధాకరమన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

విశాలాంధ్ర - చీరాల : మిఛౌంగ్ తుఫాన్ ప్రభా వంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దంటూ భారత వాతావ రణ కేంద్రం హెచ్చరిం చిన నేపథ్యంలో మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లరాదని మత్స్య అభివృద్ధి అధికారి కే.జిమ్మి రాజ్ కుమార్ అన్నారు. శనివారం తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వాడరేవులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులందరూ వారి పడవలు వలలను సురక్షిత ప్రాంతంలో భద్రపరచుకోవాలన్నారు. ఈ నెల 3నుండి 22వ తేదీ వరకు భారత వాయుసేన సూర్యలంక స్టేషన్ నుంచి క్షిపణి ప్రయోగాలు చేస్తున్నందున తీర ప్రాంతం నుండి 100కి.మీ పరిధిలో మత్స్యకారులు ఎవరూ మత్స్యవేట నిమిత్తం సముద్రంలో ప్రవేశించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడరేవు గ్రామ మత్స్యసహాయకులు డాక్టర్ డార్విన్ చాట్ల, సాగరామిత్ర ఎల్.ప్రియాంక, మెరైన్ పోలీసులు, ఓడరేవు మత్స్యకారా సొసైటి సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

అపరాలు సాగు చేసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి ; వరికి ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకో వాలని ఏరువాక కేంద్రం బాపట్ల ప్రధాన శాస్త్రవేత్త ఎం,సి ఓబయ్య రైతులకు సూచించారు. శనివారం ధర్మవరం రైతు భరోసా కేంద్రం నందు అపరాల సాగుపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్త ఓబయ్య మాట్లాడుతూ అపరాల సాగు వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. శనగ విత్తనాలు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ రానున్న మూడు రోజులు తుఫాన్ కారణంగా అధిక వర్షాలు కురుస్తాయని, లోతట్టుప్రాంతాల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణ మాట్లాడుతూ రబీలో ఈపంట నమోదు ప్రారంభించినట్లు తెలిపారు. ౖంతులు రైతు భరోసా కేంద్రాల వద్ద సంప్రదించాలని సూచించారు.

తుఫాన్ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ సిద్ధం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తీవ్ర తుఫాన్‌గా మారనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ బాపట్లకు ఈశాన్య దిశలో 710 కిలోమీటర్ల దూరంలో బంగాళా ఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం ఆదివారం తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంటుందన్నారు. దీని ప్రభావం బాపట్ల జిల్లాపై ఎక్కువగా చూపే అవకాశం ఉన్నందునా సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్,రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా సురక్షిత ప్రాంతాలకు,తుఫాన్ షెల్టర్‌కు వెళ్ళాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని,సముద్రతీర బీచ్‌ల వద్దకు పర్యాటకులు ఎవరు రావద్దని ఎస్పీ హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని,అవసరమైన ప్రాంతాలలో సహాయక శిబిరాలు,పునరావాస కేంద్రాలు గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి,సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఈదురు గాలులకు రోడ్లపై విరిగిపడే చెట్లను, కరెంట్ స్తంభాలను వెంటనే తొలగించి ప్రయాణాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేయడానికి సంబంధిత సామాగ్రి వాహనాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలన్నారు. ప్రయాణించేందుకు అనువుకాని మార్గాలలో, నీట మునిగిన రహదారుల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి రహదారులను మూసివేసి ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్,రోప్స్‌లతో పోలీసులు,గజ ఈతగాళ్లను సిద్ధం చేసుకోవాలని,వారిని లోతట్టు ప్రాంతాలలో నియమించాలన్నారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు డయల్ 100,112, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8333813228,స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

వరి రైతులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - రేపల్లె : తుఫాను ప్రభావం జిల్లాపై ఉంటుందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు వరి పంట వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సబ్ డివిజనల్ అధికారి అక్తర్ హుస్సేన్ తెలిపారు. వ్యవసాయ అధికారులు,క్షేత్ర స్థాయిలో గ్రామాలలో పర్యటించి రైతులకు సూచనలు,సలహాలు అందజేయుట జరిగినదన్నారు. వాతావరణ శాఖ అమరావతి జారీ చేసిన హెచ్చరికల ప్రకారం తుఫాను 5వ తేది ఉదయం,మఛిలీపట్నం,బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావం వలన ఆదివారం ఉదయం నుండి బుధవారం వరకు భారీ నుంచి,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోతకు సిద్ధంగా వున్న వరి పైరు వున్నట్లయితే వరి కోత యంత్రాలను ఉపయోగించి కోయాలన్నారు. పంట కోసి పనలమీద వున్నట్లయితే కట్టలు కట్టి,కుప్పలు వేసుకొని టార్పాలిన్ పట్టాలు కప్పుకోవాలని సూచించారు. చేను మీద పంట కోతకు సిద్ధంగా ఉన్నట్లయితే,కూలీల ద్వారా పనలుకట్టించి నీరు చేరని ఎత్తులో ఉంచాలన్నారు. తుఫాను తీరం దాటిన తరువాత వర్షాల వలన దెబ్బతిన్నా పనులు లేదా పైరుపై లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి,పిచికారి చేయలని తెలిపారు. యంత్రాల ద్వారా వరి కోతలు కోసిన పొలాల్లో రబీ పంటలైన మినుము,పెసర, జొన్న,మొక్కజొన్న పంటలను విత్తుకోవటం ఆపాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - చీరాల : రోటరీ క్లబ్ ద్వారా పేదలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ ఉమెన్ ఎంపవర్మెంట్,విద్య,వైద్యంకు అధిక ప్రాధాన్యతను అందిస్తున్నామని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి అఫీషియల్ విజిట్ సందర్భంగా రోటరీ క్లబ్ క్షీరపురి చీరాల వారి ఆధ్వర్యంలో చీరాల గవర్నమెంట్ ఆసుపత్రిలో వాటర్ మోటర్‌ని ప్రారంభించి,రోగులకు పండ్లు,జుబ్బాలు బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 2025నాటికి సంపూర్ణ అక్షరాస్యత రోటరీ క్లబ్ లక్ష్యమని,పేద విద్యార్థులకు రోటరీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రపంచంలో పోలియోను నిర్మూలించడానికి రోటరీ క్లబ్ చేసిన కృషి ఎనలేనిదని,రోటరీ క్లబ్స్ ముఖ్యంగా ఆరు అంశాల మీద ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందన్నారు. బేసిక్ ఎడ్యుకేషన్,తల్లిబిడ్డ ఆరోగ్యం, పరిశుభ్రత వాటర్ శానిటేషన్,పేద వారికి ఆర్థిక చేయూత,ప్రపంచ శాంతిపై పనిచేస్తుందన్నారు. అధ్యక్ష ,కార్యదర్శి ,నన్నపనేని రామకృష్ణ,నాగ మల్లేశ్వర రావులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని,హాస్పిటల్ అభివృద్ధికి మరింత సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరెంటెంట్ సుభాషిని,అసిస్టెంట్ గవర్నర్ వెంకట సురేష్,బండారు హేమంత్ కుమార్,కామాక్షి కేర్ హాస్పిటల్ డాక్టర్ తాడివలస దేవరాజు,రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్డగడ్డ మల్లికార్జున్,మువ్వల వంశీ, హనుమంతరావు,డాక్టర్ విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం,ఎం.వి మాస్టర్,రావి వెంకటరమణారావు,వెంకటేశ్వర రెడ్డి ,వి.ఎస్,డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-అద్దంకి; ఏ.పి సమగ్ర శిక్ష ఆధీనంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం కోసం శనివారం మండల విద్యాశాఖ అధికారులు గంగాధర్,సుధాకరరావులకు సమ్మె నోటీసులను అందజేశారు. తమ న్యాయమైన సమస్యలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఫీల్డ్ లెవల్‌లో తిరిగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎఫ్‌టిఎ అమలు చేయాలని,డేటా ఎంట్రీ ఆపరేటర్స్,మండల లెవల్ అకౌంటెంట్స్,మెసెంజర్స్,ఆర్ట్,క్రాఫ్ట్,పిఇటి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,పనిభారం తగ్గించాలని,అన్ని పోస్టులకు జాబ్ చార్టు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వతేదీ నుండి తలపెట్టిన సమ్మె నోటీసును,4న జరుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరుగు ఆవేదన దీక్షకు సంబందించిన మూకుమ్మడి సెలవు పెట్టి నిరసన చేపట్టనున్నట్లు సమ్మె నోటీసును అధికారులకు అందజేశారు.

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా సురేష్ నియామకం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,జె.డి శీలం ఆదేశాల మేరకు కరేద్దుల సురేష్‌ను జిల్లా అధికార ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా గంట అంజిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా కూడా ఐకమత్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అంజిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు శీలం సాగర్,బండ్లమూడి విజయ్ కుమార్, చీరాల టౌన్ అధ్యక్షులు మేరుగ రమేష్‌బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పీటర్ రమేష్ బాబు,చీరాల యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ మస్తాన్ వలి,దేవరకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : విని యోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని చందోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను శనివారం ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందోలు గ్రామ పరిధిలో గతంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం,లోవోల్టేజీ సమస్యలతో వినియోగదారులు నానా అవస్థలు పడేవారని,ఇప్పుడు ఎలాంటి అంతరాయాలు లేకుండా నిర్విరామంగా 24 గంటలు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో లోఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్యలు తీరిపోనున్నాయని చెప్పారు. దీనిలో భాగంగా రూ.3 కోట్లతో 33/11 కెవి విద్యుత్ స్టేషన్‌ను నిర్మించడం జరిగిందని వెల్లడించారు. గ్రామాల్లో మెరుగైన విద్యుత్తు సేవలను అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఇప్పటికే పెరుగుతున్న డిమాండు తగినట్లు సరఫరాపై దృష్టి సారించిన యంత్రాంగం లోవోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎంపీపీ షేక్ బాజీ,రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్,పీఏసీఎస్ అధ్యక్షుడు మండే విజయ్ కుమార్,వైసీపీ మండల కన్వీనర్ లీలా శ్రీనివాస్ రెడ్డి,చందోలు గ్రామ సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి,మునీర్,విద్యుత్ ఆపరేషన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ఆంజనేయులు,కన్స్ట్రక్షన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసరావు, చెరుకుపల్లి డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బి.హరిప్రసాద్ రావు,పివిపాలెం అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కే.చంద్రశేఖర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కో-కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ,జిల్లా,మండల,గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా శనివారం నిజాంపట్నం గ్రామంలోని హరిజనవాడలో నియోజకవర్గ అధ్యక్షులు జూలకంటి బుజ్జిబాబు మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కో-కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఏబిసిడి వర్గీకరణ చేసి బీజేపీ తన చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కన్వీనర్ కోమరాల శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర కో కన్వీనర్లు దున్నా రాబర్ట్ మాదిగ,ఆలూరి నారాయణ మాదిగ,నియోజకవర్గ కో-కన్వీనర్ విల్సన్ మాదిగ, నిజాంపట్నం మండల కన్వీనర్ దున్న ప్రదీప్ తేజ మాదిగ,మండల కో-కన్వీనర్ పట్టాభి వెంకటేశ్వర్లు మాదిగ,మండల కార్యదర్శి మట్లపూడి సుధాకర్ మాదిగ,కార్యకర్తలు మట్లపూడి ప్రసాద్ మాదిగ,పి.అనీష్ మాదిగ,ఎం.ఆనందరావు మాదిగలు పాల్గొన్నారు.

అన్నపూర్ణశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

విశాలాంధ్ర - చీరాల : దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం ఆనందంగా ఉందని మల్లేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ గోలి శ్రీనివాసరావు అన్నారు. చీరాల,పేరాల పునుగు రామలింగ మల్లేశ్వరస్వామి ఆలయంలో అన్నపూర్ణశాల ఆధునికరణ పనులను కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి ఆలయ కమిటీ నిర్వకులు ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం దాతలు ఎవరైనా విరాళాలు ఇవ్వదలచి ఉంటే కమిటీ వారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గోలి స్వాతి,రవికుమార్ దంపతులు,ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ గోలి శ్రీనివాసరావు,గంజి పార్వతి,జలగం శెట్టి అంకమ్మరావు,సంక మురళీకృష్ణ,కారంచేటీ రాజశేఖర్‌శర్మ, ఆలయ ఈవో జీవిఎల్ కుమార్ పాల్గొన్నారు.

సుభిక్షమైన పాలన అందించడమే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజలకు సుభిక్షమైన పరిపాలన అందించడమే జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. పట్టణంలోని రైలు పేట సచివాలయం పరిదిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోన రఘుపతి హాజరయ్యారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబుతో కలసి వైసీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య,ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన నగదు వివరాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ శక్తీ వంచన లేకుండా పార్టీ గెలుపు కోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మునిసిపల్ కమిషనర్ భానుప్రతాప్,పట్టణ జెసియస్ కన్వీనర్ చింతల రాజశేఖర్,బుల్లి రెడ్డి, సి.కె నాయుడు,గృహ సారధులు,సచివాలయం సిబ్బంది,వోలెంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి గెలిపించండి.. బాపట్లను అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - బాపట్ల : ఒక్కసారి గెలిపించి చూడండి బాపట్లను అభివృద్ధి చేసి చూపిస్తా అని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం పట్టణంలోని 9వ వార్డు యస్.టి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే నా బాట,భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి,తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలో టిడిపి ఎమెల్యేగా అభ్యర్థిగా పోటీ చేసేందుకు చంద్రబాబు అవకాశం ఇచ్చారని మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నన్ను మీరు గెలిపిస్తే బాపట్లలో ఏసమస్య లేకుండ పరిష్కరిస్తాన్నని హామీ ఇచ్చారు. బాపట్లను బంగారు బాపట్లగా చేసుకుందుకు కృషి చేస్తానని వాగ్దానం చేసారు. రాబోయే కాలంలో తెదేపా అధికారంలోకి రాగానే 9వ వార్డు ఎస్.టి కాలనీ వాసులకు సైడు కాల్వలు,కమ్యూనిటీ హాల్,స్మశానం,మంచినీటి కుళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, ముక్కముల సాంబశివరావు,కొల్లూరి వెంకట్రావు,ధార అశోక్,ఇనగంటి గాంధీ,ఫరీద్ మస్తాన్,సూరగని శేఖర్, హనుమాన్ జి, బోయిన మురళి, దమ్మాలపాటి రాఘవేంద్రరావు,ఏనుముల రాంబాబు,పల్లం జీవన్,ఇనగంటి సాంబశివరావు,కరీం,కాలీషా,పల్లం సరోజని,రుక్మిణి,రమాదేవి,హైమావతి,రజిని, నజ్మ,నవనీతం,ఇందు,రాణి,శ్రీదేవి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో భవిష్యత్‌కు గ్యారంటీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : జనసేన టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని జనసేన,టిడిపి ఆదేశాల మేరకు నియోజకవర్గం జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో శనివారం కొండుబోట్లపాలెం గ్రామంలో నాయకులతో కలసి ఇంటింటికి పార్టీ వెళ్లి విధి విధానాలు వివరించామని తెలిపారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ ప్రతి కుటుంబ సభ్యున్ని దగ్గరకు వెళ్లి భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వివరించామన్నారు. ఓట్ల కోసం రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ మేనిఫెస్టోలు తయారు చేస్తుంటే,వాటన్నిటికీ భిన్నంగా ప్రజల కోసం,యువత కోసం, పేద బలహీన వర్గాల కోసం,ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని తయారు చేసిన మేనిఫెస్టోలోని విధి విధానాలు వివరించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు,గోగనా అదిశేషు,మామిడాల సాంబయ్య, మామిడాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

విశాలాంధ్ర - రేపల్లె : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసినట్లు డిఎస్పీ మురళి కృష్ణ తెలిపారు. రేపల్లె రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగల ముఠాకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. డిఎస్పీ కధనం మేరకు బాపట్ల జిల్లా,చెరుకుపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డియల యుగంధర్ రెడ్డి,వీర నగరాజకుమారి,వారి శివారెడ్డి,ఆట్ల మణికంఠ రెడ్డిలు చెడు వ్యసనాలకు బానిసలై చైన్ స్నాచింగులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. యుగంధర్ రెడ్డికి కుటుంబ సభ్యులు లేకపోవటంతో ఒంటరిగా జీవిస్తున్నట్లు చెప్పారు. నగరాజకుమారికి భర్త చనిపోవడంతో వంటపనులు చేసుకుంటూ జీవిస్తుందన్నారు. యుగంధర్ రెడ్డి,నగరాజకుమారికి పరిచయం ఏర్పడటం వారికి శివారెడ్డి,మణికంఠ రెడ్డి స్నేహితులు కావటంతో నలుగురు కలిసి ఆటోలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు లాక్కుని పారిపోయేవారని తెలిపారు. ఈ ముఠా సభ్యులపై అడవులదీవి పోలీస్ స్టేషన్లో మూడు కేసులు,చెరుకుపల్లి పీఎస్‌లో రెండు కేసులు,నిజాంపట్నం,భట్టిప్రోలు పీఎస్‌లలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు చెప్పారు. దొంగిలించిన బంగారు ఆభరణాలును అమ్ముకునేందుకు శనివారం ఆటోలో సంచరిస్తుండగా వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. వీరివద్ద నుండి 107.056 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.4 వేల నగదు,స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయిలు ఉపయోగిస్తున్న ఏపీ 39 టికె 6010 నెంబర్ గల ఆటోను, ఏపీ 27 ఏటి 2625 నెంబర్ గల మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇంస్పెక్టర్ ఏ.శివ శంకర్,అడవులదీవి,చెరుకుపల్లి సబ్ ఇంస్పెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని వినతి

విశాలాంధ్ర - రేపల్లె : మీడియా మిత్రుల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దార్ మల్లిఖార్జునరావుకు వినతిపత్రం అందజేసినట్లు సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనివర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలూకా ప్రాంగణంలోని గ్రామ రెవెన్యూ అధికారుల భవనం, తహశీల్దార్ గెస్ట్ హౌస్ మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. స్పందించిన తహశీల్దార్ మల్లికార్జున రావు మీడియా మిత్రులకు తాను ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ మేరకు తహశీల్దార్‌కు మీడియా సిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకయ్య, రమేష్ బాబు, భారత్, గంగాధర్, ఆనంద్, బాను పాల్గొన్నారు.

మత్స్యకారులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మత్స్య రంగానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ మత్స్య సహాయకులు ఎర్రసాని శంకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని నిజాంపట్నం-4 సచివాలయం పరిధిలోని గోకర్ణమఠం ఫిష్ లాండింగ్ సెంటర్‌లో గ్రామ మత్స్య సహాయకులు ఎర్రసాని శంకర్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు 4వ విడత మత్స్యసాగు బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మినీ ఫిష్ వెల్డింగ్ యూనిట్స్, చేపల రవాణా వాహనాలు,సబ్సిడీపై బోటు ఇంజన్లు వలలు,కిసాన్ క్రెడిట్ కార్డులు,హెచ్‌ఎస్డీ ఆయిల్ కార్డులు,మత్స్యకార భరోసా,ప్రమాద బీమా లాంటి పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక లబ్ధి,అభివృద్ధి చెందాలని తెలిపారు.

కొనుగోలు చేసే వస్తు,సేవలకు రశీదు పొందాలి

విశాలాంధ్ర - చీరాల : వినియోగదారుల హక్కు లపట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్.ఎం. ఎల్.జె కాలేజీ ప్రిన్సిపల్ పి.సునీత అన్నారు. సెయింట్ మార్క్ లూథరన్ జూనియర్ కాలేజిలో శనివారం విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని మేలుకొలుపు కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేలుకొలుపు కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి ఇమ్మానియేలు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, కల్తీ ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. తూనికలు కొలతల పట్ల అవగాహన ఉండాలని, కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు లేదా సేవకు రశీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిపిసి మెంబర్ కట్టా శ్రీనివాసరావు, అధ్యాపకులు పుష్పరాజు, సుమ, చినపాప, షిరోరా, శివపార్వతి, మంజుల, క్రాంతి కరుణశ్రీ, అధ్యాపకేతర సిబ్బంది లక్ష్మయ్య, నీలిమ, జ్యోతి, జార్జి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్రిటెక్ 2023 సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లామ్ ఫారం గుంటూరు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సంయుక్తంగా అగ్రి టెక్ 2023ను యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ నెల 3నుంచి 5 తేది జరిగే సదస్సుకు ఏర్పాటు చేస్తున్నారని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.సి ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు వ్యవసాయంపై అధికారుల సందేశాలు ఇస్తారన్నారు. శాస్త్రవేత్తల సందేశాలు, పంటల ఉత్పత్తి, సస్య రక్షణలో ఆధునిక విధానాలు పర్యావరణ సహిత వ్యవసాయానికి సహజ వనరుల పరిరక్షణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆహార ఇంజినీరింగ్‌లో విస్తూత్న సాంకేతిక పరజ్ఞానాలపై ప్రదర్శన, సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలోని రైతులు విరివిగా ఈ సదస్సు, ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైతులు అప్రమత్తమవ్వాలి

విశాలాంధ్ర - బల్లికురవ : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫాన్‌గా మరి మూడు రోజులు పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కుస్తాయిని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎస్వి పి కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంట గింజ గట్టిపడి కోతకు సిద్ధంగా ఉన్నట్లయితే తక్షణమే వరి కోత యంత్రంతో కొయించి ధాన్యం తడవకుండా ఉండే ప్రదేశంలో ఆరబోసుకోవాలన్నారు. ఓదెల మీద ఉన్నట్లయితే తక్షణమే వాటిని గూడులు కట్టి కుప్పలు వేసుకోవాలని సూచించారు. ఒకవేళ అనుకోకుండా వరి ఓదెలు తడిసినట్లయితే వర్షాలు తగ్గిన అనంతరం మొలకలు రాకుండా ఉండేందుకు ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలన్నారు. మెట్ట పంటలైన శెనగ, మినుము, మిరప, మొక్కజొన్న తదితరు పంట పొలాలలో నీరు నిలవ ఉండకుండా ఉండేవిధంగా రైతులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ సంచాలకులు రైతులకు అందుబాటులో ఉంటారని, రైతులకు సలహాలు, సూచనలు అందిస్తారన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రేపల్లె : అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన షేక్ బషీర్ మీసా కుటుంబాలను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరగటం దురదుష్టకరం అన్నారు. బాధితులకు ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయ సహకారాల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాజీ శాసనసభ్యులు బొమ్మనైన వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు దండమూడి ధరణి కుమార్,2 7వార్డు, పార్టీ ఇన్చార్జ్ మస్తాన్ బాబు, పటాన్ బాబు, భాష, షేక్ష బాని, సయ్యద్ కరీముల్లా, షేక్ ఇస్మాయిల్, షేక్ గని,షేక్ కరీముల్లా, పోలీసు శీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వేమూరు : టీడీపీ సీనియర్ నాయకులు వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు జన్మదిన వేడుకలు తెదేపా ఆధ్వర్యంలో శనివారం వేమూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహించి ఎన్టీఆర్ పురవేదిక వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.